భూసేకరణ పనులు వేగవంతం చేయండి

కలెక్టర్ ఓ ఆనంద్

నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త జిల్లాలో ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, రైల్వే లైన్స్, నిర్మాణాల కోసం చేపట్టిన భూ సేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.. ఆనంద్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్‌లో జిల్లాలో జాతీయ రహదారులు, రైల్వే లైన్‌లు, ప్రాజెక్టుల భూసేకరణపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూసేకరణ సమస్యలు పరిష్కరించి అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపట్టాలన్నారు. రైతుల నుండి సేకరించిన భూములకు బిల్లులు చెల్లించాలన్నారు. రైతులకు, బిల్లులు చెల్లించిన వెంటనే భూములు ఆధీనంలోకి తీసుకోవాలని అధికారుల ను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రతిపాదనలు వెంటనే కలెక్టరేట్‌కు పంపాలని అధికారుల ను ఆయన ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ పూజా, నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి మలోల, కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి సీనా నాయక్, భూసేకరణ స్పెషల్ కలెక్టర్ పద్మావతి, జాతీయ రహదారుల ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.కె. చౌదరి, జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ఇడివి రమణ, తెలుగు గంగా ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీవ్, కలెక్టర్ విద్యాసాగర్, సోమశీల ప్రాజెక్ట్ ఎస్ఇ రంగ బాబు, జిల్లా ఉద్యానవన అధికారి సఉబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాగుంట పార్వతమ్మ మృతికి నివాళులర్పించిన ఇంటూరి

కందుకూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త ఒంగోలు మాజీ ఎంపీ, కావలి మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు. ఈ సందర్భంగా పార్వతమ్మ కుటుంబ సభ్యులు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని కలిసి సానుభూతి తెలియజేశారు.

బీదతో మర్యాదపూర్వకంగా దామచర్ల భేటీ

నెల్లూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త - వైద్యం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్‌గా నియమితులైన దామచర్ల సత్యనారాయణకి గురు వారం విజయవాడలోని అతిథిగృహం లో స్వీట్స్ తినిపిం చి తెలు గుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్, మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజులు శుభాకాంక్షలు తెలియజేశారు.

సోమిరెడ్డి నివాసంలో కందుల దుర్గేష్

నెల్లూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త-వైద్యం రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ గురు వారం నెల్లూరు జిల్లా పర్యటన లో భాగంగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఇంటికి విచ్చేశాడు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మంత్రి దుర్గేష్‌కు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ విందులో నెల్లూరు నగర జనసేన పర్యవేక్షకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

రవిచంద్రని కలిసిన సుబ్బారెడ్డి

నెల్లూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త-వైద్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ(సీడ్స్) చైర్మన్‌గా నియమితులైన మన్నే సుబ్బారెడ్డి విజయవాడలోని అతిథి గృహంలో గురువారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రను కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా మన్నె సుబ్బారెడ్డిని బీద శాలువాతో సన్మానించారు. స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

నారాయణని మర్యాదపూర్వకంగా కలిసిన అబ్దుల్ అజీజ్

నెల్లూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త-వైద్యం ఆంధ్రరాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా నియమితులైన నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు గురువారం విజయవాడలోని ఉండవల్లిలో ఉన్న పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఛాంబర్‌లో అబ్దుల్ అజీజ్ పొంగూరు నారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారాయణకి శాలువా కప్పి పుష్పగుచ్చాన్ని అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అజీజ్ సోదరుడు జలీల్ ఉన్నారు.

పొదలకూరు తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

పొదలకూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త పొదలకూరు పట్టణంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం డిప్యూటీ కలెక్టర్ హసీఫా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కార్యాలయంలో అసైన్డ్ భూముల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం తహశీల్దార్ సమక్షంలో అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీహోల్డ్ అసైన్డ్ భూముల వివరాలు, వాటి రికార్డులను గురించి అధికారులకు తెలియజే శారు. ఎవరైతే నిజమైన లబ్ధిదారులో గుర్తించి వారికి సంపూర్ణ హక్కులతో పట్టాలను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రీ హోల్డ్ అసైన్డ్ భూముల వివరాలు సేకరిస్తుందని 22 ఏ నిషేధిత భూముల జాబితా నుండి నిజమైన పట్టాదారుల భూములను తొలగించి వీరికి స్వచ్ఛందంగా భూముల పట్టాలను అందజేస్తామన్నారు. పొదలకూరు మండలంలో మొత్తం రెవెన్యూ గ్రామాలు 36 ఉన్నాయని 1773 సర్వే నెంబర్లలో 2709 ఎకరాలు అసైన్డ్ భూములు ఉన్నాయని వీటికి ప్రీహోల్డ్ హక్కులు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జొన్నవాడలో కామాక్షితాయి ఆలయంలో.! వేలిముద్ర వేస్తేనే బోజనం.!!

బుచ్చి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలో వేలిముద్రవేస్తేనే అన్నదాన కార్యక్రమంలో బోజనం పెడుతున్నారని భక్తులు చెబుతున్నారు. ఇదెక్కడి పద్ధతి అంటు భక్తులు వాపోతున్నారు. అమ్మవారిని దర్శించుకొని సంతృప్తికంగా బోజనం చేద్దాం అంటే మరలా వేలిముద్ర వేసే కార్యక్రమం ఏమిటి అంటు భక్తులు విస్తుపోతున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా అన్నదాన కార్యక్రమంలో వేలిముద్రల కార్యక్రమం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఒక వేళ వేళ్ళు అరిగిపోయిన పెద్ద వారికి వేలిముద్ర పడకపోతే బోజనం పెట్టారా! అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. పుణ్యక్షేత్రాలలో ఏ కార్యక్రమాలు చేపట్టినా భక్తులకు అనుకూలంగా ఉండాలికాని ఇబ్బంది పెట్టేవిధంగా ఉండ కూడదని భక్తులు విమర్శలు చేస్తున్నారు. జొన్నవాడలో గతంలో ఎన్నడు లేని విధంగా అన్నదానానికి వేలిముద్రలు వేసేదేమిటని భక్తులు తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు.

షిరిడీ సాయి మందిరంలో మండల పూజ

కోవూరు, సెప్టెంబరు 26ప్రభాతవార్త : కోవూరు లోని శాంతినగర్‌లో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో గురువారం షిరిడీ సాయి మండల పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ గుడిలో విగ్రహ ప్రతిష్ట అనంతరం గురువా రం మండల పూజ సందర్భంగా రుత్వికుల పర్యవేక్షణలో శాంతిహోమం, అభిషేకం కార్యక్ర మాలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూజలోయ పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

ప్రభుత్వ లాంచనాలతో ముగిసిన మాగుంట పార్వతమ్మ అంతిమయాత్ర

మాగుంట కుటుంబాన్ని ఓదార్చిన రాజకీయ, వ్యాపార, పుర ప్రముఖులు

నెల్లూరు,సెప్టెంబరు26 ప్రభాతవార్త-విద్య మాజీ ఎంపి, మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలు ప్రభుత్వ లాంచనాలతో ఘనంగా ముగిసాయి.అనారోగ్య కారాణాలతో చైన్నెలోని అపోలో వైద్యశాలలో చికిత్స పొందుతూ బుధవారం ఆమే పరమపదించగా , బందువులు, పుర ప్రముఖులు, అభిమానుల సందర్శనార్థం ఆమె పార్థివదేహాన్ని నెల్లూరు సరస్వతి నగర్‌లోని వారి స్వగృహంలో సందర్శనార్థం ఉంచారు. పలువురు ప్రజా ప్రతినిధులు, వివిద రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులు ఆమే పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాగుంట కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మాగుంట పార్వతమ్మ పార్థివ దేహాన్ని సందర్శించిన వారిలో రాష్ట్రవిద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, మాజీ ఎంపి, మాజీ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఒంగొలు ఎమ్మెల్యే జనార్దన్, ఉదయగిరి ఎమ్మెల్యే కాకార్ల సురేష్, మాజీ ఎంపీ పనబాకలక్ష్మీ, మాజీ ఎమ్మెల్యేలు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, కరణం బలరాం, కంభంపాటి విష్ణువర్ధన్, నన్నపనేని రాజకుమారి, మాజీ ఎమ్మెల్సీ వాకాటినారాయణరెడ్డి, వేనాటి రామచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

పోలీసు లాంఛనాలతో అంత్యక్రియల నిర్వహణ : రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గురువారం మదా్యహ్నం మూడు గంటలనుండి మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలను పోలీసు లాంఛనాలతో నిర్వహించారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రివర్యులు గోట్టిపాటి రవికుమార్ హాజరై నివాళులు అర్పించారు. నెల్లూరు, ఒంగొలు, జిల్లాల్లో మాగుంట కుటుంబానికి విడదీయరాని అనుభందం ఉందని, ఆయన పేర్కొన్నారు. అనంతరం అంతియమాత్రను నిర్వహించారు. తోలుత మాగుంట నివాసంతో ఆమె పార్థివ దేహానికి పోలీసులుగౌరవ వందనం సమర్పించగా పోలీసు బ్యాండ్‌తో నివాళులు అర్పించారు. అభిమానుల భారీ జనసందోహం నడుడ అంతియ ర్యాత కేవిఆర్ సెంటర్, ఎస్2 మీదుగా బోడిగాడితోట వరకు సాగింది. అనంతరం పోలీసులు మౌనం పాటించి, గౌరవ వందతం చేశారు. నివాళులు అర్పించటంలో పోలీసులు మూడురౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపిపారు. మాగుంట పార్వతమ్మ

క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు, సెప్టెంబరు 26ప్రభాతవార్త : కోవూరులోని గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం కోవూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని పంచాయతీలకు సంబంధించిన పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ పరీక్షలు కూడా వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఈ శిబిరాన్ని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేట్ ఆస్పత్రికే పరిమితమైన ఈ ఖరీదైన క్యాన్సర్ పరీక్షలను కోవూరు నియోజకవర్గంలోని 30 సంవత్సరాలు దాటిన మహిళలకు ఉచితంగా అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా ప్రాథమిక దశలోనే ఈ వ్యాధిని గుర్తిస్తే పూర్తిగా నివారించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ నెల 10 నుంచి ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఇందుకూరుపేట మండలంలో ప్రారంభమయ్యాయని, వారం రోజుల పాటు ఆ మండలంలోని ప్రజలు పూర్తిస్థాయిలో ఉపయోగించుకున్నారన్నారు. అనంతరం కొడవలూరు మండలంలో పూర్తి చేసి గురువారం నుంచి వారం రోజుల పాటు ఈ పింక్ బస్సు కోవూరులోనే ఉంటుందని, దీని సేవలను కోవూరు ప్రజానీకం వినియోగించుకోవాలన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న పరీక్షల సందర్భంగా క్యాన్సర్ లక్షణాలు ప్రాథమిక దశలోనే నిర్ధారణ అయితే తిరుపతి లోని సిమ్స్ ఆస్పత్రిలో టీటీడీ ప్రాణదాన పథకం ద్వారా ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నరు. దీనిని దృష్టిలో పెట్టుకుని 35 ఏళ్లు పైబడ్డ ప్రతి మహిళ ఈ క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అదేవిధంగా కూటమి నేతలు, వివిధ శాఖల అధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఈ క్యాన్సర్ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రాణాంతకమైన ఈ క్యాన్సర్ భూతాన్ని కూకటి వేళ్లతో పెకిలించాలంటే క్యాన్సర్ స్క్రీనింగ్ ఒక్కటే మార్గమన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించి క్యాన్సర్ రహిత కోవూరు సాధనకై కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి సీనియర్ వైద్యులు డాక్టర్ కిషోర్ సీరం, డాక్టర్ ఎన్. అమృత, డాక్టర్ ఎన్, క్రిష్టియా ఉస్మాని,డాక్టర్ జి. పద్మజ, డాక్టర్ సలావుద్దీన్ ఆరోగ్య సిబ్బందితో కలిసి పారిశుధ్య కార్మికులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు యాకసిరి విజయ, జెట్టి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, పార్టీ సీనియర్ నాయకులు

తిరుమూరు అశోక్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణరెడ్డి, పిచ్చిక మధుసూదన్‌రావు, మల్లికార్జునరెడ్డి , బాల రవి, వెంకట్, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, వై. వెంకటరమణమ్మ, హరి, లక్ష్మీనరసారెడ్డి, విజయసాయిరెడ్డి, జమీర్, మసూద్, అఖిలపక్ష నాయకులు సుబ్బారావు, శ్రీనివాసులురెడ్డి, అల్తాఫ్, మున్వర్‌బాషా, తదితరులు ఉన్నారు.

నిబంధనల ప్రకారం లేని కట్టడాలను నిర్మాణ స్థాయిలోనే ఆపేయండి

కమిషనర్ సూర్య తేజ

నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం నిర్దేశించిన అనుమతులను ఉల్లంఘిస్తూ జరిగే నిర్మాణాలను ప్రారంభ స్థాయిలోనే ఆపేయాలని కమిషనర్ సూర్య తేజ అధికారులను ఆదేశించారు.పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక మాగుంట లే అవుట్,ముత్యాల పాలెం తదితర ప్రాంతాల్లో కమిషనర్ గురువారం పర్యటించారు.ఈ సందర్భంగా స్థానికంగా జరుగుతున్న ఒక భవన నిర్మాణాన్ని కమిషనర్ పరిశీలించి నిర్మాణ అనుమతులను తనిఖీ చేశారు.అనుమతుల మేరకు నిర్మాణ పనులు జరుగుతున్నాయా అని కమిషనర్ విచారించి, సిబ్బందితో కొలతలు వేయించారు.అనంతరం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సచివాలయ వార్డు ప్లానింగ్ కార్యదర్శులతో మాట్లాడుతూ అనుమతుల మేరకు మాత్రమే నిర్మాణాలు జరిగేలా క్రమంతప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు.నిర్మాణంలో నిబంధనలు ఉల్లంఘించిన వారి వివరాలను కార్యాలయంలో అందజేయాలని,వారందరికీ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.అనంతరం స్థానిక పరిసరాలను పరిశీలించిన కమిషనర్,ఖాళీ స్థలాల్లో ఇచ్చట చెత్త వేయరాదు. జరిమానా విధంచబడును అన్న సూచికలను చెత్త వేస్తున్న వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని శానిటేషన్ విభాగం సిబ్బందిని ఆదేశించారు.ముత్యాలపాలెం ఒవర్ హెడ్ వాటర్ ట్యాకును కమిషనర్ సందర్శించి తాగునీటి నాణ్యతను తనిఖీ చేశారు.క్రమం తప్పకుండా తాగుటీని నాణ్యతను పరిశీలించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మాగుంట లే అవుట్ లోని కృష్ణపట్నం పోర్టు నిర్వహణలోని

పార్కు పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణ పనులను ప్రతి రోజూ చేపట్టాలని శానిటేషన్ విభాగం వారిని కమిషనర్ ఆదేశించారు.వీరి వెంట టౌన్ ప్లానింగ్ అధికారులు ప్లానింగ్ కార్యదర్శి లు పాల్గొన్నారు.

కోనలో స్వామిని దర్శించుకున్న దేవాదాయ శాఖ మంత్రి ఆనం

పెంచలకోన (రాపూరు), సెప్టంబరు 26, ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారిని గురువారం రాష్టదేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దర్శించుకోన్నారు.కోనకు వచ్చిన మంత్రి ఆనంకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారికి, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారికి, శ్రీ అంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంఆలయ వేదపండితులు,అర్చక స్వాములు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి వేదమంత్రాలతో ఆశీర్వభనాలు ఆందజేసి,స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఆందజేశారు. ఆలయ డిప్యూటీ కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డిమంత్రికి స్వామి వారి చిత్రపఠాన్ని ఆందజేశారు. ఈయన వెంట రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ కమీషనర్ శ్రీరామ సత్యనారాయణ, తిరుపతి ఆర్‌జెసి అజాద్, జిల్లా ఎండోమెంట్ ఎసి కోవూరు జనార్ధన్ రెడ్డి,ఆనం కైవల్యారెడ్డి,నాయకులు కె. రవీంద్రా రెడ్డి, రాపూరు మాజీ సోసైటీ ఛైర్మన్ చెన్ను బాస్కర రెడ్డి, నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, జిల్లా అటవీశాఖాధికారి,రాపూరు రేంజ్ అధికారి, మాజీ ధర్మకర్తల మండలి సభ్యుడు పీర్ల సోమయ్య యాదవ్, ఆలయ ప్రధానార్చకులు పెంచలయ్య స్వామి తదితరులున్నారు.దేవస్థాన ప్రాంగణంలో ఆదనపు కట్టడాలు ఆపండి స్వామి వారి దర్శనానికి వచ్చిన దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి బస్టాండ్ సమీపంలోనూతనంగా లీజుకు ఇచ్చిన 6 గదుల ముందు బాగాన అదనపు నిర్మాణాలు

నిర్మిస్తుండటం చూసి దేవస్థానంవారు ఆ కట్టడాలకు అనుమతి ఇచ్చారా అని ఎఇ వినోద్‌ను ప్రశ్నించగా గదులు లీజుకు ఇవ్వడం జరిగిందన్నారు.అందుకు మంత్రి వారికి గదులు మాత్రమే లీజుకు ఇచ్చామని మరలా వారు ఆధనంగా నిర్మాణాలు చేపడుతుంటేమీరు ఎమి చేస్తున్నారని ఆ నిర్మాణాలు ఆపాలని దేవస్థానం డిప్యూటీ కమీషనర్ పో రెడ్డి శ్రీనివాసుల రెడ్డికి, జిల్లాఎండోమెంట్ ఎసి కోవూరు జనార్ధన్ రెడ్డికి సూచించారు. దేవస్థానం పరిధిలో ఎవ్వరూ ఆక్రమ కట్టడాలు కట్టేందుకువీలు లేదని మంత్రి అధికారులకు సూచించారు.

స్వార్థ రాజకీయాల కోసం తిరుమల లడ్డు అపవిత్రమంటూ బురదజల్లడం దుర్మార్గం

వెంకటేశ్వరస్వామి చంద్రబాబుకు తగిన శాస్తి చేస్తాడు
కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త స్వార్థ రాజకీయాల కోసం తిరుమల లడ్డు అపవిత్రమంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై బురదజల్లడం దుర్మార్గమని, శ్రీ వెంకటేశ్వరస్వామి చంద్రబాబుకు తగిన శాస్తి చేస్తాడని వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కావలిలోని ఆయన స్వగృహంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రతాప్‌రెడ్డి మాట్లాడారు. వంద రోజుల పాలనలో లోపాలను కప్పిపుచ్చుతూ, వరదల్లో నష్టపోయిన వారిని ఆదుకోవడం,వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ, సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయడంలో వైఫల్యం వంటి అంశాలను దృష్టి మరల్చేందుకే బురదజల్లే కార్యక్రమానికి చంద్రబాబు దిగజారారని విమర్శించారు. వాస్తవాలు తెలుసుకోకుండా ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వాడారని రాద్ధాంతం చేయడం స్వార్థ రాజకీయాలకు నిదర్శనమన్నారు. దీనికి సంబంధించి ఈ నెల 28వ తేది వైసిపి నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గంలోని గ్రామాల్లో దేవాలయాలలో విస్తృతంగా పూజలు జరిపించాలని ఆయన కోరారు. కావలి ట్రంకురోడ్డు డబుల్ రోడ్డు కావడానికి కృషి చేసింది స్వర్గీయ మాగుంట పార్వతక్క అని తెలిపారు. ఈ రోడ్డుకు ఆమె పేరు పెడతాననడం పట్ల వైసిపి అభినందిస్తూ స్వాగతిస్తున్నామన్నారు. తాను ఎమ్మెల్యే వుండగా 2019-24 కాలంలో ఫిషింగ్ హార్బర్, రామాయపట్నం పోర్టు రెండు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సహకారంతో మంజూరు చేయించి పూర్తి చేయడం జరిగిందన్నారు. కావలి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా కావలి ట్రంకురోడ్డు 55 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడానికి శ్రీకారం చుట్టామన్నారు. బృందావనం కాలనీ నుండి ముసునూరు వరకు డ్రైనేజి కాలువలు పూర్తి చేయడం జరిగిందన్నారు.

సంగం బైపాస్ కెనాల్ కూడా మంజూరు చేయించామన్నారు. గతంలో జువ్వలదిన్నె హార్బర్ కొరకు ఆనాడు ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్సీ బీద రవిచంద్రలు కృషి చేశారన్నారు. జువ్వలదిన్నె హార్బర్ మంజూరు చేయించి వైసిపి పాలనలో పూర్తి చేయడం జరిగిందన్నారు. మేము కమీషన్లకు పాల్పడి పనులు జరగకుండా అడ్డుకుని వుంటే ఆనాడు కాంట్రాక్టర్‌గా వున్న ప్రస్తుత ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హార్బర్ పనులు పూర్తి చేసేవారా అంటూ ప్రతాప్‌రెడ్డి ప్రశ్నించారు. నిందలు వేయడం మానుకోవాలన్నారు. అభివృద్ధి చేస్తే సహకరిస్తామన్నారు. ఈ సమావేశంలో వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, గంధం ప్రసన్నాంజనేయులు, కనపర్తి రాజా, సన్నిబోయిన ప్రసాద్, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, ఏగూరి చినపుల్లయ్య, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఎరుక అనే పదాన్ని కించపరిస్తే ఎవ్వరిని క్షమించము

నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త: ఎరుకల కులస్తులకు గొప్ప చరిత్ర ఉందని,ఎరుక అనే పదాన్ని కొంతమంది కించపరుస్తూ అవమానిస్తున్నారని మరొకసారి ఇలాంటి భాష వాడితే ఎంతటి వారినైనా క్షమించనని ఏపీ ఎరుకల సేవా సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు నల్లగొండ్ల శివ హెచ్చరించారు.గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామికి పద్మావతి అమ్మ వారితో వివాహం జరుగుతుందని చెప్పిన వారే ఎరుకుల నాంచారమ్మ అన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కొన్ని సంవత్సరాలు ముందు మెడికల్ షాప్ లేని పరిస్థితుల్లో ప్రకృతి నాటు వైద్యాలు చేసి చాలా మందిని బ్రతికించిన వారు ఎరుకుల కులస్తులే అని కొనియాడారు.ఎరుకుల వారు ఒక మంత్రసాని,ఒక వైద్యుడులా ఆడవాళ్లకు సిజేరియన్ లేకుండా నార్మల్ కాన్పులు చేసేవాళ్లు అని తెలియజేశారు.శివుని ఆజ్ఞతో సరస్వతి దేవి అనుగ్రహంతో ఎకలవ్యునికి ప్రసాదించిన విల్లు విద్య కూడా తన గురువు ద్రోణాచార్యులు కోసం తన బొటనవేలు సమర్పించి తన విల్లు విద్యకు నాంది పలికిన గొప్ప త్యాగపరుడు మా ఎరుకుల ఏకలవ్యుడే అని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎరుకుల కులస్తులను గుర్తించి ఎరుకుల కార్పొరేషన్ స్థాపిస్తున్నారని,అదే తరహాలో ఆంధ్రప్రదేశ్ ఎరుకుల కులస్తులకు కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మా ఎరుకుల కులస్తులకు ప్రత్యేక స్థానాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులు ఇచ్చారని,గిరిజనలకు సంబంధించి ట్రైకర్ చైర్మన్ తో కలుపుతా ఐదుగురికి సభ్యులు నియమించారని,ఆ సభ్యుల్లో ఒక్కరు కూడా ఎరుకల కులస్తులు లేని పరిస్థితి అని బాధను వ్యక్త పరిచారు.ప్రభుత్వం ట్రైకర్ కమిటిలో మా కులస్తులను సభ్యులుగా చేర్చాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కట్ట రమణయ్య(జిల్లా గౌరవ అధ్యక్షులు)కట్టా రామారావు(జిల్లా చైర్మన్),బండి బుజ్జయ్య(జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ)నల్లగొండ్ల వెంకయ్య(జిల్లా ఉపాధ్యక్షులు)కట్ట సుబ్బరాయుడు(కోవూరు మండల అధ్యక్షుడు)కట్టా రమేష్(కోవూరు మండల ప్రధాన కార్యదర్శి)కంపాస్ శ్యామ్,కట్టా నాగేశ్వరరావు,కట్ట రజిని తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత యువతపై ఉంది

నెల్లూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త -వైద్యం : కాలుష్యాన్ని నివారించి ప్రకృతి, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత యువత, విద్యార్థులపై ఉందని జీజీహెచ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కొణతం భాస్కర్ తెలిపారు. గురువారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, రూడ్స్ చారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో వేదాయపాలెం, చైతన్యపురి కాలనీలోని సుస్మిత నర్సింగ్ కాలేజీ విద్యార్థులతో స్వచ్ఛతాహి సేవ 2024 ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛత, ప్రకృతి పరిరక్షణపై ప్రచారం చేసి విద్యార్థుల ర్యాలీని భాస్కర్ ప్రారంభించి మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ప్రతినపూనాలన్నారు. యూత్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెత్తకుండీలోనే చెత్తను వేయాలని ఆయన కోరారు. ప్రస్తుతం వస్తున్న రోగాలకు కాలుష్యం ముఖ్య కారణమైన సంగతి అని తెలుసుకోవాలన్నారు. అనంతరం వీధుల్లో పరిసరాల్లోని ప్లాస్టిక్ కవర్లు, చెత్తను, కాగితాలను పెద్ద సంచులకి సేకరించి డస్ట్‌బిన్‌లో వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీహెచ్‌పీ అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్, రూడ్స్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ షేక్ రసూల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, విశ్రాంత ఏఎస్ఐ మహబూబ్ భాషా, బి.శంకరరావు, ఎస్.సుధాకర్ సింగ్, నర్సింగ్ కాలేజీ వార్డెన్ చాందిని, ఎన్‌వైకే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్కానింగ్ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు

నెల్లూరు, సెప్టెంబర్ 26, ప్రభాత వార్త-వైద్యం : నగరంలోని పలు స్కానింగ్ కేంద్రాల్లో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జిల్లా లెప్రసి ఎయిడ్స్ క్షయ నివారణాధికారి డాక్టర్ షేక్ ఖాదర్ వలి, జిల్లా మాస్ మీడియా అధికారి కే.కనకరత్నంలు కేఎం స్కాన్ సెంటర్, రిచ్ ఆసుపత్రి, ఇమేజ్ స్కాన్ సెంటర్, రత్న సాయి ఆసుపత్రి మెగ్నెంట్ స్కాన్ సెంటర్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఆయా సెంటర్లలోని రికార్డులు, నివేదికలు, ఫామ్-ఎఫ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖాధికారి ఖాదర్ వలి స్కానింగ్ కేంద్రా నిర్వాహకులను ఎట్టి పరిస్థితుల్లోనూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయకూడదని, చేసిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ధరల పట్టిక ప్రదర్శించాలన్నారు. పీసీ, పీఎన్‌డీటీ చట్ట పరిధిలో స్కానింగ్ కేంద్రాలు నిర్వహిస్తున్న యజమాన్యాన్ని అభినందించారు. ఇలాగే ఇక ముందు కూడా నిర్వహించుకోవాలని సూచించారు. స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులకు పీసీ, పీఎన్‌డీటీ చట్టం నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. స్కానింగ్ పరీక్షలు నిర్వహించిన ప్రతి గర్భిణీ వివరాలను సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసి, సంబంధిత నెల వారి నివేదికలను ప్రతి నెల 2వ తేదీ లోపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం లోని విభాగంలో సమర్పించాల్సిందిగా ఆదేశించారు. ఈ తనిఖీల్లో వారితో పాటు జిల్లా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ జి.విజయ్ కుమార్ పాల్గొన్నారు.

పొదలకూరులో పోషకాహార మహోత్సవాలు

పొదలకూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త : పొదలకూరు మండలం మర్రిపల్లి సెక్టార్ పరిధిలోని దుగ్గంట రాజుపాలెం అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార మహోత్సవాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సిడిపిఓ విజయలక్ష్మి, సూపర్వైజర్ జ్యోతిలక్ష్మి, ఎలిమెంటరీ స్కూల్ హెచ్ ఎం, అబుబకర్, మాల కొండయ్య హాజరై య్యారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు బాలింతలు తల్లులు కిశోర బాలికలు పోషకాహారం గురించి రక్తహీనత వ్యక్తిగత పరిశుభ్రత గురించి అనేక అంశాలు గురించి వివరించారు. 0.5 శాతం పిల్లల బరువులు ఎత్తులు ప్రతి నెల 10వ తేదీ లోపల అంగన్వాడి కేంద్రంలో వేయించుకోవాలని తెలియజేశారు. బిడ్డ పర్యవేక్షణ గురించి తల్లులకు వివరించారు. అతి తీవ్ర లోపల ఉన్న బిడ్డలను సాధారణ స్థితికి బరువు పెరిగేలా తల్లులకు అవగాహన కల్పించారు. చిరుధాన్యాలతో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషణ విలువలు కలిగిన పదార్థాలను డెమో నిర్వహించి వాటి అంశాలను తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్టార్ ఎడబ్ల్యూడబ్ల్యూ అందరూ స్కూల్ టీచర్లు, తల్లులు హాజరయ్యారు.

యోగా ద్వారా మానసిక ప్రశాంతత ఆరోగ్యం

రాపూరు,సెప్టంబరు26ప్రభాతవార్త : క్రమం తప్పకుండా జీవన విధానంలో యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత,ఆరోగ్యం చేకూరుతుందని రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సునంధ తెలిపారు. పోషణ్ మా ఆక్టివిటీలోభాగంగా ఆమె అంగన్‌వాడీ కార్యకర్తలతో మాట్లాడుతూ పై కార్యక్రమంలో బాగంగా గర్భవతులకు,బాలింతలకుపెరటి తోటల పెంపకం ఏ విధంగా నిర్వహించాలో అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్యమైన జీవన శైలినిమెరుగుపరచడానికి ఆయుష్ జీవన విధానాలు అయినటువంటి అయూష్,ఆయుర్వేధ,యోగా,యునాని,సిద్ద మరియు హోమియోపతి పద్ధతులపై వారికి అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు. యోగా క్యాంపు ఏర్పాటు చేసి యొగాలాభాలను వారికి తెలియచెప్పాలని, కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ధనమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎస్‌కె. ఆసీఫా, ఎస్.కె షాభీరా,యం.సునీత, కె.రాజమ్మ, కె.ప్రమీలా, తదితరులున్నారు.

పేద ప్రజల అభ్యున్నతికి చంద్రబాబు కృషి

వింజమూరు,సెప్టెంబర్26ప్రభాతవార్త: రాష్ట్రంలోని పేద ప్రజల అభ్యున్నతికోసం కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నాడని టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ పేర్కొన్నారు. గురువారం వింజమూరు పంచాయతీ పరిధిలోని బొమ్మరాజు చెరువులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వ 100రోజుల పాలనను వివరించారు. రాష్ట్రంలోని ప్రజలందరూ ఇది మంచి ప్రభుత్వమని విశ్వసిస్తున్నారని గత ప్రభుత్వ పనితీరు బాగా లేనందున ఇంటికి పంపారన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గెలుపొందినప్పటి నుండి నియోజకవర్గ అభివృద్ధికొరకు రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి నియోజకవర్గ వెనుకబాటును గురించి తెలియజేసి అత్యధిక నిధులు సాధించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నైతికతను కోల్పోనంత వరకు ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ పరిరక్షించబడుతుంది

కావలి రూరల్,సెప్టెంబరు 26 ప్రభాతవార్త : నైతికతను కోల్పోనంత వరకు ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ పరిరక్షించబడుతుందని కావలి రెండవ పట్టణ ఎస్ఐ గౌస్‌బాషా తెలిపారు. జమాయతే ఇస్లామి ఇహింద్ ఆధ్వర్యంలో నైతికతే నిజమైన స్వేచ్ఛ అనే అంశంపై గురువారం కావలి పట్టణంలోని జవహర్ భారతి జూనియర్ కళాశాలలో సదస్సును నిర్వహించారు.ఈ సదస్సు కళాశాల ప్రిన్సిపాల్ సన్ని శామ్యూల్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ఎస్ఐ గౌస్‌బాషా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నేరాలు, శిక్షలు, సెక్షన్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సదస్సుకు ముఖ్యవక్తగా చాకలకొండ శారద పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు సమాజ నిర్మాతలుగా ఎదగాలంటే బాల్యం, కౌమారం, యవ్వనదశల్లో నీతి, నిజాయితీ, ధర్మం, చిత్తశుద్ధితో జీవిల లక్ష్యం ఏర్పరచుకొని ఆ వైపు ప్రగతి మార్గాన పయనించాలని తెలిపారు. ఈ దశలోనే నైతికత కల్గిన సేచ్ఛతో వ్యవహరించాలన్నారు. నేటి సమాజంలో పసి పాప నుండి ముసలి అవ్వ దాకా మాన, ప్రాణ భద్రత లేకుండా జీవించే పరిస్థితికి కారణం నైతికత దెబ్బతినడానికి కారణమన్నారు. జమాయతే ఇస్లామి ఇహింద్ స్థానిక కన్వీనర్ షేక్ ఫాతిమా మాట్లాడుతూ నైతికతే నిజమైన స్వేచ్ఛని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడం చాలా సంతోషంగా వుందన్నారు. ఈ సదస్సులో ఉద్యమ కన్వీనర్ షేక్ బుష్రా, హబీబా, షకీలా, షాహిని, విద్యార్థులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆత్మహత్యాయత్నం

విడవలూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త : స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుచ్చిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన నిమ్మల నాగార్జున తన తల్లి భూమి తనకు ఇప్పించాలని ఆందోళనకు దిగారు. కుటుంబ సభ్యులతో నినాదాలు చేస్తూ పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చౌకచర్ల గ్రామంలో సర్వే నెంబర్ 185/బిలో 4.32 సెంట్లు భూమి ఉంది. అయితే అధికారులు లబ్ధిపొంది తమ తల్లి భూమిని రీసర్వే పేరుతో నికుదల రమాదేవి పేరుపై 2.32 సెంట్లు భూమిని నమోదు చేసి రికార్డ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య పై పలుమార్లు తమ కుటుంబం సభ్యులు తహశీల్దార్ కార్యాలయంకు తిరిగి తిరిగి అలసిపోయి ప్రాణాలు పోగొట్టుకుని ఈ రోజు తమ తల్లి కూడా అనారోగ్యానికి గురై మంచానం పడినది పరిస్థితి ఏర్పడిందని గోడువెల్లపుచ్చుకున్నారు. ఈ భూ సమస్యపై జిల్లా అధికారులను కలిసి సమస్యలను తెలియపరచగా రెవెన్యూ కోర్టుకు ఆదేశించడం కూడా జరిగింది. కోర్టు ఈ సమస్యను కోట్టివేయడం కూడా జరిగితే రెవెన్యూ రికార్డులో రమాదేవి పేరును పొందిపరచున్నారని తెలియజేశారు. కోర్టు నిర్ణయంతో పరిష్కారం తహశీల్దార్ చౌకచర్ల గ్రామానికి చెందిన మద్దిల బలరామయ్య భూమిని భార్య కాంతమ్మకు ఇవ్వడం ఆమె కూతురు నిమ్మల ఉమా మేనమామ నికుదల లక్ష్మయ్యకు కౌలుకి ఇవ్వడం జరిగింది, అప్పటి నుండి ఆ భూమి వారి ఆధ్వర్యంలోనే సాగు చేసుకుంటున్నారు. లక్ష్మయ్య భూమిని అమ్మినట్లు నకిలీ స్టాంపులపై సంతకాలు చేయించుకుని పాస్ పుస్తకాలు రికార్డు పూర్వకంగా నమోదు చేయించుకున్నారు. అయితే నికుదల రమాదేవి పేరు మీద రెండు ఎకరాల పొలం రికార్డులు నమోదు పరచుకున్నాడు. ఇటీవల రీ సర్వే జరగడంతో కొన్ని అనివార కారణాలు జరిగాయి. ఈ సమస్యను జిల్లా అధికారులకు తెలియజేసి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఈ భూ సమస్యపై రెండు వర్గాల వారు కోర్టును సంప్రదించారు. పూర్తి నివేదిక రావడంతో సమస్య పరిష్కారం చేయడం జరుగుతుందని తెలియజేశారు.

రాపూరు డిప్యూటీ తహశిల్దార్‌గా అశోక్ కుమార్ భాద్యతల స్వీకరణ

రాపూరు,సెప్టంబరు26ప్రభాతవార్త : రాపూరు మండల డిప్యూటీ తహశిల్దార్‌గా అశోక్ కుమార్ గురువారం రెవెన్యూ కార్యలయంలో భాద్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సునీల్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో చేజర్లలో డిప్యూటీతహశిల్దార్‌గా పనిచేస్తున్న అశోక్ కుమార్‌ను రాపూరులో నియమిస్తూ జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయడంతో ఈ మేరకు ఆయన రాపూరులో డిప్యూటీ తహశిల్దార్‌గా భాద్యతలు స్వీకరించారు.

ఎంపిటిసి వెలినేని మహేష్‌నాయుడు తల్లి ఉత్తరక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

దగదర్తి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త : వైసిపి దగదర్తి మండల యువత అధ్యక్షులు,ఎంపిటిసి వెలినేని మహేష్ నాయుడు తల్లి ఉత్తరక్రియల్లో గురువారం కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహేష్‌నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మూడు కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ

ఆత్మకూరు, సెప్టెంబర్26ప్రభాతవార్త: జూనియర్ ఎన్‌టిఆర్ నటించిన దేవర సినిమా విడుదల సందర్భంగా టీమ్ తారక్‌ట్రస్ట్ సహకారంతో ఐక్యఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలంలోని పలు ప్రాంతాలకు చెందిన నిస్సహాయ స్థితిలో ఉన్న మూడు కుటుంబాలకు నాణ్యమైన బియ్యం , నిత్యావసర సరుకులు, పండ్లు అందజేశారు. అనంతరం ఎన్‌టిఆర్ వీరాభిమాని, ఐక్యఫౌండేషన్ చైర్మెన్ పయ్యావుల రామకృష్ణ చౌదరి మాట్లాడుతూ ఎన్‌టిఆర్ అన్న గారి స్ఫూర్తితో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం శుభ పరిణామమన్నారు. దేవర సినిమా ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నామన్నారు. ఈకార్యక్రమంలో శాఖమూరి జయంత్, నవీన్, మహాత్మ, చందు, సుబ్బరాయుడు , అభిమానులు పాల్గొన్నారు.

బదిలీపై వెళుతున్న సబ్‌రిజిస్ట్రార్‌కు ఆత్మీయ సన్మానం

వింజమూరు,సెప్టెంబర్26ప్రభాతవార్త: వింజమూరు మండల సబ్‌రిజిస్ట్రార్ సయ్యద్ మహబూబ్‌బాషా బదిలీ వెళుతున్న సందర్భంగా కార్యాలయ సిబ్బంది , వింజమూరులోని ప్రముఖులు సబ్‌రిజిస్ట్రార్‌ను శాలువాలు, పూల మాలలు ఘనంగా సన్మాని ంచారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ 2021 జనవరి నెలలో అల్లూరు నుండి వింజమూరు వచ్చానని నాటి నుండి నేటివరకు విధినిర్వహణలో ఎంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించానన్నారు. ఇక్కడి ప్రజలు ఎంతో ఆత్మీయతతో సహకరిస్తూ వారి పనులను చేసుకువెళ్ళడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సబ్‌రిజిస్ట్రార్ పనిచేసినంతకాలం నిగర్విగా సహృదయంతో అందరితో కలిసిమెలిసి ఎవరిని నొప్పించకుండా మెలిగారన్నారు. ఇలాంటి అధికారి ఇక్కడి నుండి బదిలీ కావడం బాధాకరమైనప్పటికీ ఉద్యోగులకు బదిలీ తప్పదు కనుక మరొక చోట అందరితో ఇలాగే ఉండాలని కోరారు. ఈకార్యాలయ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు కూడా బదిలీ అయ్యారు. సబ్‌రిజిస్ట్రార్ వెంకటగిరికి, నెల్లూరు నుండి వింజమూరు రిజిస్ట్రార్‌గా కోటేశ్వరరావ్ నియమితులయ్యారు. శ్రీనివాసులు కావలికి వెళ్ళగా గూడూరు నుండి వింజమూరుకు జయకృష్ణ నియమితులయ్యారు. ఈకార్యక్రమంలో సూరం వెంకటేశ్వర్లురెడ్డి, బి.తిరుపాలురెడ్డి, జూపల్లి రాజారావ్,చేబ్రోలు వసంతరావ్, పల్లాల కొండారెడ్డి, కొండా సుధీర్, ఎం.రాజారావ్, మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, వీరయ్య, గూడా నరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిలో హడలెతిస్తున్న కుక్కలు

బుచ్చి సెప్టెంబర్ 26ప్రభాతవార్త : బుచ్చిరెండ్డిపాళెంలో కుక్కలు ప్రజల్ని భయభ్రా ంతుల్ని చేస్తున్నాయి. కుక్కలు గుంపులు గుంపు లుగా రోడ్లులలో అడ్డంగా వుంటు దారిన వచ్చేపో యే వారని కరుస్తు న్నాయి. ఖాజా నగర్‌లో కుక్కలు విఫరీతంగా ఉన్నాయి.ఆప్రాంత వాసులు భయాందోళనకు గురౌతు న్నారు. మున్సి ఫల్ అధికారులు బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలో హడలెత్తుస్తున్న కుక్కల్ని పట్టించాలని ప్రజలు కోరుతున్నారు.

ఉత్తరకాలువకు నీటిని విడుదల చేసిన మంత్రి ఆనం

అనంతసాగరం, సెప్టెంబర్26ప్రభాతవార్త: సోమశిల జలాశయం నుంచి ఉత్తరకాలువకు గురువారం స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పవర్‌టన్నెల్ ద్వారా 300క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. తొలుత గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్తరకాలువకు నీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమశిల సోమేశ్వరస్వామి ఆలయ పూర్వ వైభవం అభివృద్ధికి 12కోట్ల రూపాయలు మంజూరు చేశామన్నారు. సోమశిలలో ఎ.కో టూరిజం కొరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఏర్పాటు చేయరనున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమం శంఖుస్థాపనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ రానున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మండల టిడిపిఇ అధ్యక్షురాలు మునగపాటి సునీత సుబ్బరాజు, టిడిపి నాయకులు మెట్టుకూరు కృష్ణారెడ్డి, సోమేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తలు ఉప్పల విజయ్‌కుమార్, ఆర్‌డిఒ మధులత, సోమశిల ప్రాజెక్ట్ ఎస్ఇ వెంకటరమణారెడ్డి, సోమశిల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దశరథరామిరెడ్డి, అధికారులు, జనసేన కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

క్రీడల్లో క్లీన్ స్వీప్ చేసిన నరసాపురం క్రీడాకారిణులు

ఇందుకూరుపేట, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త ఇంటుకూరుపేట మండలంలోని ఎంవీఆర్‌ఆర్ జడ్‌పీ హెచ్‌స్కూల్ ప్లస్, నరసాపురం విద్యార్థులు డీఎల్ఎన్‌ఆర్ ఉన్నత పాఠశాల బుచ్చిలో సెప్టెంబర్ 24,25,26వ తేదీల్లో కోవూరు నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ క్రీడా పోటీల్లో అండర్-14 ఇయర్స్‌లో అమ్మాయిల విభాగంలో ఖోఖో, కబడ్డీలో ఫస్ట్ ప్లేస్ మరియు స్పోర్ట్స్‌లో 100 మీటర్స్‌లో మొదటి స్థానం, 200 మీటర్లలో మొదటి స్థానం, 400 మీటర్లలో మొదటి స్థానం, 600 మీటర్లలో మొదటి స్థానం, లాంగ్‌జంప్‌లో మొదటి స్థానం, 4' 100 మీటర్లలో మొదటి స్థానం సాధించడం జరిగింది. అలాగే అండర్-17 ఇయర్స్ అమ్మాయిల విభాగంలో ఖోఖో, కబడ్డీలో మొదటి స్థానం, 100 మీటర్స్‌లో మొదటి స్థానం, 200 మీటర్లలో మొదటి స్థానం, 400 మీటర్లలో మొదటి స్థానం, 800 మీటర్లలో మొదటి స్థానం, లాంగ్‌జంప్‌లో మొదటి స్థానం, ట్రిపుల్ జంప్‌లో మొదటి స్థానం, హై జంప్‌లో మొదటి స్థానం 4' 100 మీటర్లలో రిలే లో మొదటి స్థానం సాధించి క్రీడల్లో పాల్గొన్న అన్నింటిలో విజేతగా నిలిచి కోవూరు నియోజకవర్గంలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో నరసాపురం పాఠశాల క్లీన్ స్వీప్ చేయడం జరిగింది. గురువారం పాఠశాలలో విద్యార్థులకు అభినందన సభ జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది విజయం సాధించిన విద్యార్థులకు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ముజీర్‌ని అభినందించి క్రీడల్లో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.

సాయినాథునికి పూజలు

విడవలూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త : విడవలూరు గ్రామంలో వెలసియున్న శ్రీ దత్తాత్రేయ సాయినాథునికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి పాలాభిషేకం, తైలాభిషేకం, కుంకు మార్చనలు చేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఆలయ సేవకులు వ్యవహ రించారు. రాత్రి పూల అలంకరణ పూజలు చేశారు. దీంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలకు ఉభయ కర్తలుగా ఆలయ కమిటీ వ్యవహరించారు.

తిమ్మారెడ్డిపాలెం, గంగపాలెంలో ఘనంగా పోషణ మాసోత్సవం

లింగసముద్రం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త : లింగసముద్రం సెక్టార్ పరిధిలోని తిమ్మారెడ్డిపాలెం పంచాయతీ, గంగపాలెం పంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ సూచనల మేరకు సూపర్‌వైజర్ రాధా పర్యవేక్షణలో అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రమీల, లక్ష్మీ, ఓబులమ్మ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవాల్సిన వంద రోజులు సంరక్షణ గురించి అవగాహన కల్పించారు. చిరుధాన్యాల ప్రాధాన్యత గురించి వివరించారు. సీమంతపు వేడుక, పరిసరాల పరిశుభ్రత, చేతులు పరిశుభ్రత గురించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

లక్ష్మమ్మ మృతికి నివాళులర్పించిన మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే దామచర్ల, ఇంటూరి, ఉగ్ర, బీఎన్

కందుకూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త : కందుకూరు మండలం ఓగూరు గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసులు తల్లి లక్ష్మమ్మ దశదిన కర్మ జరిగింది. గురువారం సాయంత్రం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల

డిఎస్ఆర్ ట్రస్ట్‌లో మెగా ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

అల్లూరు, సెప్టెంబరు 26 ప్రభాతవార్త అల్లూరులోని దేవిరెడ్డి శారద ఛారిటబుల్ ట్రస్ట్‌లోని శారద హెల్త్ సెంటర్ నందు 29వ తేది మెగా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నామని గురువారం ట్రస్ట్ అడ్మిన్ మేనేజర్ అనిల్‌కుమార్‌రెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జ్ రామ చంద్రయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ 29న జరిగే మెగా ఉచిత వైద్యశిబిరంలో నెల్లూరు కిమ్స్ హాస్పిటల్ వారి సహకారంతో జనరల్ ఫిజిషియన్ డాక్టర్ వై.రవికిరణ్, ఎముకలు, కీళ్ళ నిపుణులు డాక్టర్ కె.బాలకొండయ్య, ఫిట్స్, పక్షవాతం వైద్య నిపుణులు డాక్టర్ వి.అభినయరెడ్డి, కాన్పులు, గర్భకోశ వ్యాధి నిపుణులు డాక్టర్ టి.జి.లక్ష్మీదుర్గ, చర్మ వ్యాధి నిపుణులు డాక్టర్ బండి మంజీరలు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. అలాగే ఎల్‌విప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ స్వర్ణభారత్ ట్రస్ట్ వెంకటాచలం వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. రోగులు తమ వద్ద వున్న పాత మెడికల్ రిపోర్టులు తీసుకురావాలని కోరారు. ఈ వైద్యశిబిరాన్ని అల్లూరు మండల, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వాటర్‌ప్లాంట్ మరమ్మతుకు 20 వేలు ఆర్థిక సాయం

కావలి రూరల్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త కావలి పట్టణం వైకుంఠపురం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో గత ఆరు నెలలుగా ఎంతో మంది విద్యార్థుల దాహార్తిని తీర్చే వాటర్‌ప్లాంట్ మరమ్మతులకు గురికావడంతో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ మేఘమాల, సభ్యులు సత్యనారాయణ తదితరుల సహకారంతో అదే వార్డుకు చెందిన విద్యావేత్త సామాజిక స్పృహ కలిగిన మల్లి రాము దాతృత్వంతో వాటర్ ప్లాంట్ మరమ్మతులకు 20 వేల రూపాయలు అందజేశారు. యాజమాన్య కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు, తల్లి దండ్రుల సమక్షంలో గురువారం వాటర్‌ప్లాంట్ మెకానిక్ శివారెడ్డికి నగదు అందజేశారు. పాఠశాల సిబ్బంది, విద్యాకమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, వైకుంఠపురం వాసులు దాత మల్లి రాముకు కృతజ్ఞతలు తెలియజేశారు.

పల్లెపాలెం ఐలాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

టూరిజం శాఖ మంత్రిని కలిసిన టిడిపి నాయకులు వంశీకృష్ణారెడ్డి



విడవలూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త విడవలూరు మండలం ఊటుకూరు గ్రామ పంచాయితీ పల్లెపాలెం ఐలాండ్‌ని అభివృద్ధి పరచాలని టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ని గురువారం కలిసి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో ఐలాండ్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో వంశి రెడ్డి ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు.

వరద బాధిత పిల్లలకు నోట్‌బుక్స్ వితరణ చేసిన ఆటో డ్రైవర్ సురేంద్ర

కావలి రూరల్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో దాతలు నేలపాటి వెంకట రమేష్, సంయుక్త సేవా సంస్థ సహకారంతో విజయవాడ ముంపు ప్రాంతం అజిత్‌సింగ్‌నగర్‌లోని యంకెబియంసి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో 400 మంది విద్యార్థులకు నోట్‌బుక్స్, గ్రాఫ్ నోట్‌బుక్స్ వితరణ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇమామ్, హనుమంత రావులు మాట్లాడారు. ఇటీవల విజయవాడలో కురిసిన వర్షాలకు ఈ ప్రాంతాలు జలమయ మైనా యని విద్యార్థుల పుస్తకాలు కొట్టుకుపోయా యన్నారు. తమ పాఠశాలలో చదువుతున్న వారంతా పేదవా రేనని తెలిపారు. ఇంత వరకు తమ పాఠశాల విద్యార్థులకు సాయం అందలేదన్నారు. ఎక్కడో కావలి పట్టణం నుండి సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర నోట్ పుస్తకాలు వితరణ చేయడం చాలా సంతోషంగా వుందన్నారు. సురేంద్రకు, దాతలకు, సంయుక్త సేవా సంస్థ సభ్యులకు ధన్య వాదాలు తెలిపారు. సురేంద్ర మాట్లాడుతూ తమ సంస్థ సభ్యులు నేలపాటి వెంకట రమేష్ సహకారంతో 700 మంది విద్యార్థులకు నోట్‌బుక్స్ ఇచ్చే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు ఐదు సార్లు విజయవాడ వరద బాధితులకు సహాయం చేయడం జరిగిందని సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

బృందావనం కాలనీలో ఓలేటి గుప్తా తల్లి వర్ధంతిలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

కావలి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త కావలి పట్టణం బృందావనం కాలనీలో నివసిస్తున్న ఓలేటి గుప్తా తల్లి జాలలక్షమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో గురువారం కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఆమె చిత్రపటం ముందు పూలు వుంచి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి వెంట వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి నేతలు కుందుర్తి శ్రీనివాసులు, చెన్ను ప్రసాద్‌రెడ్డి, జిలుమూడి వెంకటేశ్వరరెడ్డి, బొగ్గవరపు సత్యనారాయణ, పరుసు మాల్యాద్రి, రేమాల గోవిందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఓలేటి గుప్తా, రవి, తేజలను పలకరించారు. కొద్దిసేపు వారితో ముచ్చటించారు.

బస్సు రద్దు తో తీవ్ర ఇక్కట్లు

వరికుంటపాడు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త : మండలంలోని గువ్వాడి, కాంచెరువు, బోయమడుగుల గ్రామాల మీదుగా ప్రకాశం జిల్లా పామూరుకు వెళ్లే ఆర్టీసీ బస్సు సర్వీసును ఇటీవల రద్దు చేయడంతో ప్రజలు, కళాశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ మార్గంలో అనేక సంవత్సరాలుగా ఉన్న ఏకైక బస్సును అధికారులు ఒంటేద్దు పోకడలతో రద్దుచేయడంతో పామూరు కళాశాలలు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు పడుతూ ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుందిని వాపోతున్నారు. ప్రతి రోజు మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం, నిత్యవసర వస్తువుల కోసం పామూరుకు ఎంతో మంది వెళ్తుంటారనీ, అలాగే కళాశాలకు ఆయా గ్రామాల నుండి ఆడపిల్లలు వెళ్తుంటారని, వైద్యశాలలకు వెళ్లె రోగుల భాధలు వర్ణాతీతంగా మారాయి. విద్యార్థినిలు ఉదయం ఏలాగోళ ఆలస్యంగా కళాశాలకు వెళ్ళిన తిరిగి ఇంటికి చేరాలంటే పడే కష్టాలు ఏవరికి చెప్పుకోవాలో అర్థం కాక ఆవేదన చెందుతున్నారు. కళాశాల వదిలిన తరువాత జడదేవి వరకు నెల్లూరు బస్సులో వచ్చిన అక్కడి నుండి గమ్యం చేరాలంటే ఏ క్షణాన ఏ ఇబ్బంది వస్తుందో అనే భయాలతో ఆటోలలో ఓంటరిగా ప్రయాణం చేస్తున్నారు. తమ బిడ్డలు ఇంటికి చేరేవరకు తల్లిదండ్రులు కూడా భయం భయంగా ఏదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ఓ వైపు స్వయంగా ఎమ్మెల్యే ప్రతి గ్రామానికి బస్సు నడుపుతామని చెప్తుంటే ఆర్‌టిసి అధికారులు మాత్రం ఉన్న ఒక్క బస్సును తొలగించడం దారణం అని ప్రజలు విమర్శిస్తున్నారు. కాబట్టి సంబందిత అధికారులు స్పందించి గతంలో ఉన్న బస్సు సర్వీసును యధావిధిగా కొనసాగించాలనీ ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థినిలు కోరుతున్నారు.

నేడు కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ కాంశ్య విగ్రహావిష్కరణ

నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ 23వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఉదయం నెల్లూరు నగరంలోని భక్తవత్సల నగర్‌లో రెవెన్యూ భవన్‌కు కేటాయించిన స్థలంలో కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ కాంశ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సంఘం అధ్యక్షులు, ఏపిజెఎసి, అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ సతీమణి కామాక్షి సుధాకర్ ప్రసాద్, వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా ఘనంగా జరుగుతుందని ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలుగుదేశం నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జిల్లా రెవెన్యూ అధికారి జనరల్ సెక్రటరీ రామిశెట్టి వెంకట రాజేష్, నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ. మలోలా ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ. మలోలా ఎస్‌విఎస్ఆర్ నెల్లూరు జిల్లా రెవెన్యూ సంఘ అధ్యక్షులు అల్లంపాటి పెంచల రెడ్డి, కార్యదర్శి కె. డానియల్ పీటర్ రావు, ఏపిజెఎసి అమరావతి ముఖ్య నాయకులు, విఆర్ఓ సంఘం నాయకులు పాల్గొననున్నారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో ఆర్‌కె విద్యార్థుల ప్రతిభ



వింజమూరు, సెప్టెంబర్26ప్రభాతవార్త: మండలం రాధాకృష్ణ ఉన్నతపాఠశాలలో గురువారం జనవిజ్ఞానవేదిక నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి చెనికల సాహిద్ , 9వ తరగతి విద్యార్థి గుండ్లపల్లి లోకేష్ ,8వ తరగతి విద్యార్థి కుంచం లాస్య లు ప్రతిభను చాటి ఉపాధ్యాయుల ప్రశంసలు అందుకున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోలుబోయిన రమేష్, సైన్స్ ఉపాధ్యాయులు విజయకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తురకపల్లిలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

మర్రిపాడు, సెప్టెంబర్26ప్రభాతవార్త: డిసిపల్లి పొగాకు బోర్డు పరిధిలోని తురకపల్లి గ్రామంలోని స్వచ్ఛతాహిసేవా 2024 భాగంగా ఏక్ పేడ్-మాకే నామ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిసిపల్లి పొగాకు బోర్డు వేలంకేంద్ర నిర్వహణాధికారి జి.రాజశేఖర్, దుత్తలూరు మండల రెవెన్యూ అధికారి నాగరాజు, రైతు నాయకులు , పొగాకుబోర్డు సిబ్బంది పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో రైతులకు రేరేడు, తెల్లమద్ది, టేకు ,మద్ది, ఎర్రచందనం వంటి మొక్కలను ఉచితంగా అందజేసి తురకపల్లిలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి పిలుపు మేరకు గాంధీ జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్17నుండి అక్టోబరు 2వరకు స్వచ్ఛతాహిసేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా డిసిపల్లి పొగాకుబోర్డులో ప్రతి ఒక్కరూ అమ్మపేరుతో ఒక మొక్కను నాటాలని ఈకార్యక్రమాన్ని తలపెట్టిందని మొక్కలు పెంచడం వలన ఉపయోగాలను తెలిపారు. దుత్తలూరు తహసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ప్రతి పొగాకు రైతు వారికి ఉన్న పొలంలో కొంత మొక్కలను పెంచాలని అప్పుడే కాలుష్యం తగ్గి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈకార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలపై స్పెషల్ ఆఫీసర్ సమీక్ష

మనుబోలు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం స్పెషల్ ఆఫీసర్ ఎంవీ సుబ్బారెడ్డి జగనన్న కాలనీలో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాల పైన సమీక్ష నిర్వహించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల ఇళ్ల నిర్మాణంపై దృష్టి పెటారు. ఈ ప్రయత్నంలో కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్పెషల్ ఆఫీసర్లు జగనన్న కాలనీలో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు ప్రత్యేక ఆదేశాలు ఇచ్చారు. ఈ ప్రయత్నంలో మనుబోలు స్పెషల్ ఆఫీసర్ ఎంవీ సుబ్బారెడ్డి, ఎంపీడీఓ గదిలో సమీక్షించారు. మండలంలోని 19 పంచాయతీల్లో 26 జగనన్న లేఅవుట్లలో నిలిచిపోయిన ఇళ్ల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. స్లాబ్ లెవల్‌కు ఎన్ని ఇళ్ల నిలిచిపోయాయి, ఎన్ని ఇళ్లు స్లాబ్ వేయాలనే దానిపై హౌసింగ్ ఏఈ రవికుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. గత ఐదేళ్లలో జగనన్న లేఅవుట్లలో ఇంత వరకు ఒక్క గృహం కూడా పూర్తి కాకపోవడం కొత్త ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. ఈ నేపథ్యంలో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణానికి కావాల్సి ఇసుక సమస్యను హౌసింగ్ ఏఈ రవికుమార్ స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తెచ్చారు. త్వరితగతిన ఇళులన పూర్తి ఎప్పటికప్పుడు తన దృష్టికి తేవాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో తహశీల్దార్ సీహెచ్ సుబ్బయ్య ఎంపీడీఓ గండవరపు వెంకటేశ్వర్లు, ఉపాధిహామీ ఏపీఓ రాజమ్మ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్వతమ్మకి నివాళులర్పించిన బీజేపీ నేతలు

నెల్లూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త-వైద్యం దివంగత మాగుంట సుబ్బరామి రెడ్డి సతీమణి, ఒంగోలు మాజీ ఎంపీ, కావలి మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ పార్థివ దేహానికి నెల్లూరులోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న వారి నివాసంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, రాష్ట్ర మోర్చాల అధ్యక్షుడు పుట్టేటి సురేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్నేటి ఆంజనేయులు గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాగుంట పార్వతమ్మ మృతితో ఒక గొప్ప మానవతా వాదిని కోల్పోయామన్నారు. పార్వతమ్మ జమిందారు కుటుంబం నుండి వచ్చినప్పటికీ, ఎటువంటి భేషజాలు లేకుండా, పేద దనిక అనే తేడా లేకుండా అందిని ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు పరిష్కరించి అందరి మన్ననలు పొందిన నిగర్వి అన్నారు. ఒంగోలు పార్లమెంటు సభ్యురాలుగా కావలి శాసనసభ్యురాలిగా ఆ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. వారి మృతితో ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయామని తెలిపారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. పలువురు బీజేపీ నేతలు వారితో పాటు ఉన్నారు.

అగ్ని ప్రమాధ బాధిత కుటుంబానికి రెడ్‌క్రాస్ చేయూత

జలదంకి, సెప్టంబర్26, ప్రభాతవార్త: విద్యుత్ షాట్ సర్క్యూట్ అగ్నిప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోయి సర్వస్వం కోల్పోయిన కుటుంబానికి మండల రెడ్‌క్రాస్ శాఖ చేయూతనిచ్చింది. జలదంకి మండలం జమ్మల పాళెం కొత్త హరిజనవాడ మైనంపాటి వినోద్ నివాసం ఇటీవల విద్యుత్ షాట్ సర్క్యూట్ వల్ల కాలిపోవడంతో ఆకుటుంబం వీధినపడింది. దీంతో గురువారం రెడ్‌క్రాస్ మండలశాఖ చైర్మన్ వడ్డే శ్రీనాధ్‌రెడ్డి, కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ మరియు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి రాష్ట్ర పాలకమండలి సభ్యుడు డాకారపు రవిప్రకాష్, జిల్లా రెడ్‌క్రాస్ పాలక మండలి సభ్యుడు కలికి శ్రీహరిరెడ్డిలు బాదిత కుటుంబాన్ని పలకరించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగితెలుసుకున్నారు. తక్షణసాయం కింద సామగ్రిని అందజేశారు. అంతేకాకుండ శ్రీనాద్‌రెడ్డి తనవంతు సాయంగ మూడువేల రూపాయల నగదును ఇచ్చారు. ఈసందర్భంగ ఆయన మాట్లాడుతు ప్రకృతి వైపరీత్యాలు, ఇతర విపత్తుల వల్ల నష్టపోయిన వారికి ఇండియన్ రెడ్‌క్రాస్ అండగావుంటు పలు రకాల సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. అనంతరం జలదంకి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాల్యాద్రిని ఈబృందం కలసింది. పాఠశాలలో జూనియర్ రెడ్‌క్రాస్ శాఖ ఏర్పాటుగూర్చి చర్చించింది. ఈసందర్భంగ రవిప్రకాష్ మాట్లాడుతు విద్యార్థి దశనుంచే మానవతా విలువలు పెంపొందించేక్రమంలో రెడ్‌క్రాస్ విద్యార్థి విభాగాలైన జూనియర్ రెడ్‌క్రాస్, 12వ తరగతి లోపు ఆపై విద్యార్థులతో యూత్ రెడ్‌క్రాస్ శాఖలు ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈక్రమంలో మండలంలోని ఐదు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలతోపాటు ప్రవేటు విద్యాసంస్థలలో కూడాజూనియర్ రెడ్‌క్రాస్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగ రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు చేస్తామని కావున పాఠశాల యాజమాన్య కమిటీలు, ఉపాధ్యాయులు సహకరించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

ఉద్యానవన పంటలపై రైతులు అవగాహన చేసుకోవాలి

కోవూరు, సెప్టెంబరు 26ప్రభాత వార్త : ఉద్యానవన శాఖ ప్రభుత్వం ద్వారా అందిస్తున్న వివిధ సబ్సిడీలు , పథకాలపై రైతులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎంవీ సుబ్బారెడ్డిఅన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలో పొలం పిలుస్తోందికార్యక్రమంలో భాగంగా రైతులకు ఉద్యానవన పంటలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్, తీగజాతి కూరగాయలు ఉద్యానవన పంటలపై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టాల న్నారు. డిప్రిగేషన్ ద్వారా 90 శాతం సబ్సిడీతో రైతులకు అందజేయడం జరుగుతుందని, అదేవిధంగా స్ప్రింక్లర్లను 70 శాతం సబ్సిడీతో అందజేయడం జరుగుతుందని, ఇటువంటి మంచి అవకాశాన్ని రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డి. ప్రమీలమ్మ, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, ఆత్మ మాజీ చైర్మన్ కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, రైతులు ఉన్నారు.

మా ఇంటి పరిసరాల్లో స్మశాన వాటిక వద్దు

కోవూరు, సెప్టెంబరు 26ప్రభాత వార్త: కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామ పరిధిలో ఇటీవల ముస్లిం స్మశాన వాటిక సంబంధించి మండల అధికారులు స్థల పరిశీలన చేపట్టారు. ఈ మేరకు గురువారం ఆ ప్రాంతానికి సంబంధించిన మహిళలు పెద్ద సంఖ్యలో తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. తమ ఇంటి పక్కనే స్మశాన వాటిక ఏర్పాటు చేయడం వలన తాము ఇబ్బందులు పడతామని, దీనిని దృష్టిలో పెట్టుకుని వేరే ప్రాంతంలో ఈ స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు తహసీల్దార్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో గుమ్మలదిబ్బ గ్రామస్తులు వై. వెంకటరమణమ్మ, హరి, కె. వాసు, ఎం. విజయ, విమల, రమణమ్మ, పెద్ద సంఖ్యలో మహిళలు ఉన్నారు.

ఐరన్ ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి

కోవూరు, సెప్టెంబరు 26ప్రభాతవార్త : అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భవతులు, బాలింతలు రక్తహీనతను నివా రించడానికి ఐరన్ ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని ఐసీ డీఎస్ సూపర్‌వైజర్ రాధిక అన్నారు. కోవూరు పంచాయతీ పరిధి లోని రాళ్లమిట్ట అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా గర్భవతుల కు, బాలింతలకు అవగాహన కల్పించే కా ర్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని గర్భవ తులు, బాలింతలు తప్పక తీసుకోవాల న్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రం లో వస్తున్న చిన్నారులకు సంబంధించి ప్రతి నెల బరువు , ఎత్తు తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా గర్భవతులు కూడా బరువు, ఎత్తులను తప్పనిసరిగా తీసుకుని పోషణ్ ట్రాకర్ యాప్‌లో నమోదు చేయాలని ఈ సందర్భంగా ఆమె అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సునీత, ప్రమీల, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

దస్తావేజు పోయినది

నా క్లయింటు షేక్ షఫీ తండ్రి అహమ్మద్ సాహెబ్ ఇచ్చిన సంజాయిషీ మేరకు నా క్లయింటు యొక్క స్థలమునకు సంబంధించి లింకు డాక్యుమెంటు నెం. 1469/ 1996 ఒరిజినల్ బుచ్చిరెడ్డిపాళెం బస్టాండు వద్ద జెరాక్స్ సెంటర్ నందు పోయినది. ఎవరికైనా దొరికిన యెడల క్రింది అడ్రస్సుకు సంప్రదించవలసినదిగా కోరుచున్నాము.

షేక్.షఫీ
సెల్: 95537 88896

సం/-ఐ.నరసింహారావులుB.A., B.L.,
అడ్వకేట్ & నోటరీ
సెల్: 98484 14967

శాంతినగర్‌లో భారీ దొంగతనం

- 25 సవర్ల బంగారు, 2 కేజీల వెండి అపహరణ

కోవూరు, సెప్టెంబరు 26 ప్రభాతవార్త : ఇంటికి తాళం వేస్తే చాలు.. చోరీ చేసేందుకు గుర్తు తెలియని దొంగలు సిద్ధంగా ఉన్నారు. వారి కంటికి తాళం వేసిన ఇల్లు కనిపిస్తే ఇక అంతే.. కోవూరు తాలూకా ఆఫీస్ సమీపంలోని శాంతినగర్ 2వ వీధిలో నివాసం ఉంటున్న ఉప్పలపాటి నాగిరెడ్డి ఇంట్లో బుధవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు తలుపులు పగలకొట్టి బెడ్‌రూమ్‌లో ఉన్న అల్‌మారాలో 25 సవర్ల బంగారు నగలు, 2 కేజీల వెండిని అపహరించుకుపోయారు. ఉప్పలపాటి నాగిరెడ్డి దంపతులు 25వ తేది ఉదయం ఇంటికి తాళం వేసి రేబాలలో ఉన్న తమ కుమార్తె ఇంటికి వెళ్లారు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు తలుపు తాళాలు పగలకొట్టి భారీ చోరీకి పాల్పడ్డారు. సమాచారం తెలుసుకున్న బాధితులు ఇంటిని పరిశీలించి వెంటనే పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు గురువారం ఉదయం సంఘటనా స్థలాన్ని రూరల్ డీఎస్పీ జి. శ్రీనివాసరావు, క్లూస్ టీమ్‌తో కలిసి నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబ సభ్యులతో దొంగతనం సంబంధించి వివరంగా మాట్లాడారు. అనంతరం చోరీ జరిగిన బెడ్‌రూమ్ ప్రాంతాన్ని నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు రూరల్ సబ్ డివిజన్ పరిధిలోని ఏ ప్రాంతంలోని వారైనా ఊరికి వెళ్తున్న అటువంటి వారు ఎల్‌హెచ్ఎంఎస్ యాప్‌లో నమోదు చేసుకుంటే ఆ ఇంటిపై పోలీసు నిఘా ప్రత్యేకంగా ఉంటుందన్నారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న గ్రామ పెద్దలు వారి వారి నివాస ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా దృష్టి సారిస్తే సాధ్యమైనంద వరకు ఇటువంటి దొంగతనాలను పూర్తిగా అరికట్టవచ్చన్నారు. ముఖ్యంగా ఇంట్లో విలువైన ఆభరణాలు పెట్టకుండా బ్యాంక్ లాకర్ సదుపాయాన్ని ఉపయోగించుకుంటే ఇటువంటి సంఘటనలు జరిగే పరిస్థితి రాదన్నారు. సుదూర ప్రాంతాలకు గానీ , వివాహాలకు గానీ వెళ్లేవారు తప్పనిసరిగా సమీపంలో ఉన్న పోలీస్‌స్టేషన్‌కు లిఖితపూర్వకంగా సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా క్లూస్ టీమ్ బృందం సభ్యులు దొంగతనం జరిగిన ఇంట్లో వేలిముద్రలు సేకరించారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్, సిబ్బంది ఉన్నారు.

విజేతలకు బహుమతులు పంపిణీ

కోవూరు, సెప్టెంబరు 26ప్రభాతవార్త : కోవూరులోని జెట్టి బలరామిరెడ్డి ప్రభ

పెనుబల్లి సర్పంచ్,ఆయన తల్లిపై దాడి

10 మందిపైన కేసు నమోదు
అక్రమ ఇసుక తరలిస్తున్నవారిని అడ్డుకున్నందుకే దాడి

బుచ్చి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య,ఆయన తల్లిపైన,మరి కొంతమందిపై దాడి చేసినట్లు ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఇసుక ట్రాక్టర్లు అడ్డుకున్నందుకు 10 మంది తపై దాడి చేశారని పెంచలయ్య ఫిర్యాదు చేశారు. జొన్నవాడ నుండి అక్రమంగా ఇసుక తరలించుకొని పోతున్న ట్రాక్టర్లను అడ్డుకోవడంతో కొద్దిసేపు వారి మధ్య వాగివ్వాదం జరిగింది.తరువాత ఇసుక ట్రాక్టర్ డ్రైవర్లు సర్పంచ్ ఓడా పెంచలయ్యను,వాళ్ళ అమ్మను మరికొంత మందిని విచక్షణా రహితంగా కొట్టగా వారిని 108 వైద్యశాలకు తీసుకొని వచ్చారు. సిఐ శ్రీనివాసులురెడ్డి ఇసుక అక్రమంగా తరలించుకొని పోతున్న వారిని అదుపులోకి తీసుకొని 10 మందిపైన కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అనన్య హాస్పటల్,మాడరన్ ఐ హాస్పటల్ ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం

బుచ్చి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ లోని అనన్య హాస్పట ల్,మా డరన్ ఐహాస్పటల్ నేతృత్వంలో ఉచిత కంటి వైబిరం నిర్వహించారు. ఈకార్యక్రమంలో డాక్టర్లు ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైనవారికి అతి తక్కువ ఖర్చు 3వేల రూపా యాలతో కంటిపరిక్షలు చేసేందుకు కొంత మందిని ఎంపిక చేశారు. డాక్టర్ కామాక్షయ్య మాట్లాడుతు ప్రతి నెల అనన్య హాస్పటల్‌లో స్పెషలి స్టు డాక్టర్లచే పలురకాల వ్యాధులకు సంబందించి వైద్యశిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇటీవల కూడా కొన్ని వైద్యశిబిరాలు నిర్వహించగా మంచి స్పందన లభించినట్లు తెలిపారు. ప్రజలు అనన్యహాస్పటల్ వారు నిర్వహించే వైద్యపరీక్షలు చేయించుకోవాలనిసూచించారు.నెల్లూరు సూపర్ స్పెషల్టీసేవాలు అనన్యహాస్పటల్ డాక్టర్లు అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, మోడరన్ వైద్యశాల పిఆర్ఒ టి .రవికుమార్, ప్రజలు పాల్గొన్నారు.

స్వచ్ఛతాహిసేవలో చీపురుపట్టిన ఎమ్మెల్యే సోమిరెడ్డి

వెంకటాచలం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త వెంకటచాలం మండలం గొలగమూడిలో నిర్వహించిన స్వచ్ఛతా హిసేవ కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన స్వయంగా చీపురుపట్టి చెత్తను ఉద్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించడంతోపాటు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.త్వరలోనే సర్వేపల్లి నియోజకర్గంలోను పచ్చధనం,పరిశుభ్రతకోసం ప్రత్యేక కార్యక్రమం చేపట్టబోతున్నట్లు ఆయన తెలిపారు. గొలగమూడి భగవాన్ వెంకయ్యస్వామి ఆశ్రమ ఈఒ బాల సుబ్రమణ్యం, డిపిఒ సుష్మితారెడ్డి, విద్యార్థులు,అధికారులు ,తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

మాగుంట పార్వతమ్మకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

కావలి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త ఒంగోలు మాజీ ఎంపి, కావలి మాజీ శాసనసభ్యురాలు మాగుంట పార్వతమ్మ పార్థివదేహంపై పూలమాలవుంచి కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాళులర్పించారు. నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని పార్వతమ్మ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ప్రతాప్‌కుమార్‌రెడ్డిని ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి ఆలింగనం చేసుకున్నారు. ప్రతాప్‌రెడ్డి వెంట కావలి వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, కనపర్తి రాజశేఖర్, గంధం ప్రసన్నాంజనేయులు, పేరం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

కలెక్టర్‌ను కలిసిన రాష్ట్ర నాయకుడు బొప్పరాజు

నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త ఉద్యోగుల శ్రేయస్సు కొరకు అహర్నిశలు శ్రమించి ఉద్యమ బాటలో ప్రాణాలర్పించిన కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ 23వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర నాయకుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు నెల్లూరు జిల్లాకి విచ్చేసి తొలుతా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ చంబర్‌లో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్‌ని కలిసి పుష్పగుచ్చం అందించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కార్తీక్ కలిసి పుష్పగుచ్చం అందించారు.

వరద బాధితుల కోసం టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రూ.1,23,060 విరాళం

కందుకూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త కందుకూరు పట్టణంలోని టీఆర్ఆర్ ప్రభు త్వ డిగ్రీ కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్ , సిబ్బంది. విజయవాడ వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించి గురు వారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును కలిసి ఆ విరాళాన్ని ము ఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు. కళాశాలలో సేవలందిస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది ఒక రోజు వేతనమైన 1,10,987 రూపాయలు, అదే విధంగా కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వాలంటీర్లు, కళాశాల విద్యార్థుల నుంచి మరియు కందుకూరు ప్రజల నుంచి రూ.12,073 రూపాయలను సేకరించారు. ఈ విధంగా కళాశాల సిబ్బంది, ఎన్ఎస్ఎస్ తరపున కళాశాల రూ.1,23,060 సీఎం సహాయనిధి కోసం ఇంటూరి నాగేశ్వరరావుకు అందించారు. సేవా కార్యక్రమాల్లో టీఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల ఎప్పుడూ ముందు ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి.రాజగోపాల్‌బాబు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు కోపాటి నరేష్ రాజా, షేక్ షానాజ్ బేగం, లైబ్రేరియన్ గడ్డం బ్రహ్మయ్య పాల్గొన్నారు.

మాగుంట పార్వతమ్మ మృతికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ తూమాటి

కందుకూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త మాజీ ఎంపీ మాగుంట పార్వతమ్మ బుధవారం నాడు అ నారోగ్య కారణంగా కన్నుమూశారు. నెల్లూరులోని మాగుంట స్వగృహంలో కి.శే మాగుంట పార్వతమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు.

అబ్దుల్ అజీజ్‌ని సన్మానించిన గిరిధర్‌రెడ్డి

నెల్లూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త-వైద్యం రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా నియమితులైన తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌ని టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి గురువారం నగరంలోని హరినాథపురంలో ఉన్న అబ్దుల్ అజీజ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్‌కి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఇరువురు కాసేపు ముచ్చటించుకున్నారు. నూకరాజు మదన్ కుమార్‌రెడ్డి, దాట్ల చక్రవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాగుంట పార్వతమ్మ మృతి బాధాకరం : టీడీపీ నేతలు

నెల్లూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త-వైద్యం మాగుంట పార్వతమ్మ మృతి తీవ్రంగా కలిచివేసిందని తెలుగుదేశం పార్టీ మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ, టీడీపీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, నన్నపనేని రాజకుమారిలు అన్నారు. గురువారం నగరంలోని మాగుంట నివాసంలో ఆమె పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ కుటుంబంగా రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టిన మాగుంట కుటుంబం అనేక దశాబ్దాలుగా ప్రజల అభ్యున్నతికి పాటుపడినారని అన్నారు. నెల్లూరు జిల్లా అక్కగా అందరి ఆప్యాయతలు అందుకున్న పార్వతక్క ఎంపీగా, ఎమ్మెల్యేగా బాధ్యతాయుతంగా సేవలందించారని గుర్తు చేసుకున్నారు. నెల్లూరు జిల్లా ప్రకాశం జిల్లాలో మాగుంట సుబ్బరామిరెడ్డి చేసిన సేవలను కొనసాగించిన గొప్ప మహిళగా పార్వతమ్మను అభివర్ణించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

పార్వతమ్మ భౌతికకాయానికి నివాళులర్పించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

నెల్లూరు, సెప్టెంబర్26,ప్రభాతవార్త- వైద్యం నగరంలోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న మాగుంట సుబ్బరామిరెడ్డి నివాసంకి గురువారం చేరుకుని మాగుంట పార్వతమ్మ మృతదేహానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాగుంట పార్వతమ్మ పార్థివదేహానికి నివాళులర్పించారు. ప్రభుత్వం తరపున అధికార లాంఛనాలకు గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతమ్మ ఎంపీ, ఎమ్మెల్యేగా విశేష సేవలందించారన్నారు. ప్రకాశం, నెల్లూరు రాజకీయాల్లో ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉందని ప్రజలతో మాగుంట కుటుంబానికి విడదీయలేని అనుబంధం ఉందన్నారు. ప్రకాశం జిల్లా అభివృద్ధిలో మాగుంట కుటుంబం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో అద్భుతమైన పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి

సంగం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త రాష్ట్రంలోప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి ప్రశంసించారు. మండలంలోని వెంగారెడ్డి పాళెం గ్రామంలోగురు వారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భా గంగా ఇంటింటికి తిరుగుతు ఆయన కరపత్రాలను పంపీణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు వంద రోజులు ఎన్‌డిఎ కూటమి పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజలచేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుంటున్నారని అన్నారు. అలాగే ఆత్మకూరు నియోజకర్గంలోమంత్రి ఆనం రామానారాయణరెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామి చేస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలో వంద రోజుల పాలన గురించి వివరిస్తు ఇంటింటికి తిరిగి సంక్షేమపథకాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

షిరిడీ సాయి మందిరంలో మండల పూజ

కోవూరు, సెప్టెంబరు 26ప్రభాతవార్త : కోవూరులోని శాంతినగర్‌లో వెలసి ఉన్న షిరిడీ సాయి మందిరంలో గురువారం షిరిడీ సాయి మండల పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ గుడిలో విగ్రహ ప్రతిష్ట అనంతరం గురువారం మండల పూజ సందర్భంగా రుత్వికుల పర్య వేక్షణలో శాంతిహోమం, అభిషేకం కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతా లనుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజలోయ పాల్గొన్న భక్తులకు నిర్వాహకులు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

మాగుంట పార్వతమ్మ అంత్యక్రియల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి

కావలి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త ఒంగోలు మాజీ ఎంపి, కావలి మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి గురువారం పాల్గొన్నారు. ఆమె అంతిమయాత్రలో పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు. ఆమె నివాసం దగ్గర నుంచి స్మశాన వాటిక వరకు వెళ్లారు. అక్కడ కడసారి వీడ్కోలు పలికారు.

నూకసానికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ కల్పన, మండల తెలుగు యువత కార్యదర్శి సురేష్

లింగసముద్రం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ టూరిజం డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ నూకసాని బాలాజీని లింగసముద్రం మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు గూడురి కల్పనా రంగనాథ్ గురువారం ఒంగోలులో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేశారు. అదేవిధంగా మేదరమెట్ల పాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూరపాటి విజయభాస్కర్, పెద్దపవని టీడీపీ నాయకులు మధు, నారిశెట్టి వెంకటేశ్వర్లు, బాలాజీని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బోడి సురేష్ యాదవ్ పుష్పగుచ్చం అందజేసి డాక్టర్ నూకసాని బాలాజీకి ఆయన నివాసంలో శుభాకాంక్షలు తెలియజేశారు.

పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

కోవూరు, సెప్టెంబరు 26ప్రభాతవార్త : మన ఆరోగ్య పరిరక్షణ కోసం పరిసరాల పరిశుభ్రత కోసం పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు నిరుపమానం అని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కొనియాడారు. కోవూరులోని గ్రామ పంచాయతీ ఆవరణంలో గురువారం కోవూరు నియోజకవర్గ స్థాయి సంబంధించి ఐదు మండలాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు సఫారీ మిత్ర సురక్ష సివాస్ పథకం కింద వారందరికీ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోనా సమయంలో గానీ , వరదలు ముంచెత్తినప్పుడు కానీ పారిశుధ్య కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు చేపట్టారన్నారు. అటువంటి వారు ఒక్కరోజు గ్రామ పంచాయతీలో విధులకు రాకపోతే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ప్రతి ఒక్కరూ ఊహించుకోవాలన్నారు. వారు చేస్తున్న కష్టం అంతా ఇంతా కాదని, కోవూరు నియోజకవర్గంలో అన్ని గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు తాము ఎల్లవేలలా అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదేవిధంగా పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం ద్వారా ఏమైనా పథకాలు ఉంటే వాటిని వారికి అందేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. పార్టీ నాయకులు వారి వారి ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికుల సమస్యల పట్ల ప్రత్యేకంగా చొరవ చూపి అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పారిశుధ్య కార్మికులు కూడా విధులు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా మాస్కులు వేసుకోవాలన్నారు. ఇటీవల విజయవాడలో జరిగిన వరదల్లో మన నియోజకవర్గం నుంచి అనేక మంది పారిశుధ్య కార్మికులు అక్కడికి వెళ్లి సేవలు చేశారని, ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. అక్టోబర్ 2వ తేది గాంధీ జయంతి పర్వదినం సందర్భంగా పంచాయతీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులను తమ ట్రస్టు ద్వారా ప్రత్యేకంగా సన్మానించేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా పంచాయతీ అధికారిణి సుస్మితారెడ్డి మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని పారిశుధ్య కార్మికుల కోసం ఇటువంటి వైద్య క్యాంపులు ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇందుకు ఆమెకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు యాకసిరి విజయ, జెట్టి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, పార్టీ సీనియర్ నాయకులు తిరుమూరు అశోక్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణరెడ్డి, పిచ్చిక మధుసూదన్‌రావు, మల్లి కార్జునరెడ్డి , బాల రవి, వెంకట్, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, వై. వెంకటరమణమ్మ, హరి, లక్ష్మీనరసారెడ్డి, విజయసాయిరెడ్డి, జమీర్, మసూద్, అఖిలపక్ష నాయకులు సుబ్బారావు, శ్రీనివాసులురెడ్డి, అల్తాఫ్, మున్వర్‌బాషా, తదితరులు ఉన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

చేజర్ల సెప్టెంబర్ 26 ప్రభాతవార్త చేజర్ల మండలంలోని పుట్టుపల్లి వద్ద పెన్నానది నుండి అక్రమంగా రాత్రి సమయాలలోఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లును బుధవారం రాత్రి చేజర్ల పోలీసులు కాపు కాచిపట్టుకున్నారు.ఈ ఇసుక ట్రాక్టర్లు ఉలవపల్లి,కొలపనాయుడుపల్లి గ్రామానికి చెందిన వ్యక్తులుగా గుర్తించడం జరిగింది.కొలపనాయుడు పల్లికి చెందిన ట్రాక్టర్ యజమాని శంకర్‌రెడ్డిగా విచారణలో తేలింది. ట్రాక్టర్ యజమానులపై చేజర్ల ఎస్ఐ ప్రభాకర్ కేసు నమోదు చేసి ట్రాక్టర్లు స్వాధీనం చేసుకున్నారు.కాగా పెన్నానది నుండి రాత్రి సమయాలలో ఇసుకను తరలించే వారికి గట్టి నిఘా ఏర్పాటు చేశమాని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఎఎస్ఐ నాగరాజు. కానిస్టేబుల్ మల్లి ఉన్నారు.

పట్టాభిని సన్మానించిన ముక్కాల

నెల్లూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త -వైద్యం మాజీ నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ రాష్ట్ర సివిల్ సప్లై డైరక్టర్‌గా ఎన్నికైన వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి ని బుధవారం నగరంలోని హరినాథపురం లో ఉన్న పట్టాభి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా పట్టాభి రామిరెడ్డిని ద్వారకానాథ్ శాలువా కప్పి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఏపి పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్

డైరక్టర్‌గా తాళ్ళ నరసింహస్వామికి ఘన సన్మానం

బుచ్చి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాలెం నగర పాలక పంచాయితీకి సం బందించిన ఏపి పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరక్టర్ తాళ్ళ నరసింహస్వామికి ఘన సన్మానం చేశారు.తిరుపాల బృందం తాళ్ళ స్వామికి శాలువాలు కప్పి పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. నూతనంగా ఆయన ఏపి పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరక్టర్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించనున్న నేపద్యంలో ఆయనకు ఈ సన్మానం చేసినట్లు వారు తెలిపారు. మంచి వ్యక్తికి ఈ పదవి ఇచ్చారంటు వారు ప్రశంసించారు.

గంజాయి విక్రేతల అరెస్టు

నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త నెల్లూరు రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం పై గంజాయి కలిగి ఉన్న ఇద్దరు వ్యక్తులను రైల్వే పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. గురువారం ప్లాట్ ఫామ్ పై అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను నెల్లూరు రైల్వే పోలీసులు, ఆర్పిఎఫ్ సిబ్బంది అదుపులోకి తీసుకొని వారి బ్యాంగులను తనిఖీ చేయగా, అందులో ఐదు కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ముదాయిలను రైల్వే పోలీస్ స్టేషన్‌కు తరలించి రైల్వే సిఐ భుజంగరావు పర్యవేక్షణలో ఎస్ఐ మాలకొండయ్య కేసు దర్యాప్తు చేపట్టారు.

నెల్లూరు రూరల్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత

టిడిపి నేత, పోలీస్ సిబ్బంది మధ్య వాగ్వివాదం

నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త ఒక కేసులో మధ్యస్థనికి వచ్చిన టిడిపి నేతలకు, నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి మధ్య చిన్నపాటి వాదోపవాదాలతో ప్రారంభమైన గొడవ చివరకు స్టేషన్ ఎదుట ంరెండు వర్గాల పోటాపోటీ నిరసనల వరకు వెళ్ళింది. వివరాల్లోకి వెళ్లితే ఇటీవల నగరం చుట్టుపక్కల చోటు చేసుకుంటున్న దొంగతనాలపై ఎస్పి జి. కృష్ణకాంత్ ఆదేశాలతో దృష్టి సారించి రంగంలో దిగిన రూరల్ స్టేషన్ సిఐ వేణు ఆధ్వర్యంలో బృందం ఒక దొంగను అదుపులోకి తీసుకుంది. అతని చ్చిన సమాచారం మేరకు దొంగతనం చేసిన సొత్తు రికవరీ కోసం అతని వద్ద నుండి బంగారం కొనుగోలు చేసిన వ్యాపారని పోలీసులు తీసుకువచ్చారు.

ఈ కేసుకు సంబంధించి చోరీ సొత్తు కొనుగోలు చేసిన వ్యాపారి తరపున మధ్యస్థానికి వచ్చిన టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావుకు స్టేషన్ సిబ్బందికి నడుమ రికవరీ చేసే విషయంలో భిన్నాభిప్రాయాలు ప్రారంభమై ఘర్షణ వరకు దారితీసాయి. ఈ క్రమంలో సుబ్బారావు స్టేషన్ నుండి బయటికి పోలీసులు తీసుకొస్తున్న క్రమంలో కొందరు టిడిపి నాయకులు వీడియోలు తీస్తుండగా పోలీస్ సిబ్బంది అడ్డుకున్న ప్రయత్నం చేశారు. ఈ పెనుగులాటలో సుబ్బారావు చేతికి గాయమైంది. పోలీసులు తన పట్ల దురుసుగా ప్రవర్తించారంటూ ధర్మవరం సుబ్బారావు స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. ఆయనకు మద్దతుగా కొందరు టిడిపి నాయకులు అక్కడికి చేరుకున్నారు. ఇదే సమయంలో చోరీ కేసుకు సంబంధించిన బాధితులు కూడా అక్కడికి చేరుకుని నిరసనకు దిగారు. చోటా పోటీ ఆందోళనలతో అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న రూరల్ డిఎస్పి ఘట్టమనేని శ్రీనివాసరావు, స్టేషన్ వద్దకు చేరుకుని సుబ్బారావుతో మాట్లాడి శాంతింప చేశారు.